

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం , 24 మే , 2024 పేజీలు : 03


## బాన్సువాడ లో మరో మృతు దేహం లభ్యం

### వారం రోజుల్లో మూడు శవాలు బాన్సువాడలో కలకలం

**బాన్సువాడ, సూర్య మేజర్ న్యూస్, మే 23:** బాన్సువాడ ప్రాంతంలో వారం రోజుల్లో ఇద్దరు మహిళలు, ఒక బాలుడి శవాలు అనుమానాస్పద స్థితిలో లభించాయి. గత వారం పట్టణంలోని వీక్లీ మార్కెట్ లో ఓ మహిళ, బాలుడి శవాలు లభించగా, గురువారం ( మే 23) నాడు మండలంలోని కృష్ణా నగర్ తాండా వద్ద మరో మహిళ శవం లభించింది. మద్నూర్ మండలం అండే కెళూర్ గ్రామానికి చెందిన అక్క, తమ్ముడి మృతి మిస్టరీని ఛేదించకముందే, మరో మహిళ హత్య కలకలం రేపుతోంది. ఈ మహిళ ను సైతం గత వారం లొనే హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రెండు హత్యలకు సంబంధించిన విచారణ శరవేగంగా సాగుతోంది. బాన్సువాడ మండలం కృష్ణ నగర్ తాండా సమీపంలోని అడవి ప్రాంతంలో లక్ష్మి అనే మహిళ మృత దేహం లభ్యం అయింది. మృతురాలు గాంధారి మండలం బుర్గుల్ గ్రామస్తురాలిగా పోలీసులు గుర్తించారు. వారం క్రితం బాన్సువాడ వారాంతపు సంతలో కూరగాయలు అమ్మి ఇంటికి తిరిగి రాకపోవడంతో గాంధారి పోలీసు స్టేషన్ లో కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు నమోదు



చేయించారు. లక్ష్మి వారపు సంతల్లో కూరగాయలు అమ్మేది అని కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం నాడు అడవిలో శవం లభించింది. ఈ మూడు హత్యలపై ఎస్పీ సీరియస్ గా స్పందించారు. గురువారం ఎస్పీ సింధు శర్మ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. శవం కుళ్లి పోవడంతో సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వ హించారు. హత్యనా? లేక అత్య చారం చేసిహత్య చేశారా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సన్న వరికి బోనస్ హర్షనీయం

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే వానకాలం సీజన్ నుంచి సన్నవడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం హర్షణీయమని మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్న గారి నాగరాజు గౌడ్ లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడ్ డే మిల్స్, గురుకుల హాస్టల్, రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని, అందుకే సన్న బియ్యం పంపిణీ కోసం ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతి రైతన్నకు క్వింటాల్కు వరి ధాన్యంకు 500 బోనస్ అందిస్తామని ఇచ్చిన హామీ అమలుకు కేబినెట్లో తీసుకున్న నిర్ణయం యావత్ తెలంగాణ రైతాంగానికి శుభపరిణామామని ఆయన అన్నారూ. పిల్లలను ప్రోత్సహించి సన్నధాన్యం సాగు పెంచాలని బోనస్ అందిస్తామన్న నిర్ణయంతో ఈ వానాకాలం వరి సాగు విస్తీర్ణం మరింత పెరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరివేస్తే ఉరేనని సన్న సన్న రకాలు సాగు చేసిన రైతులకు క్వింటాలకు రూపాయలు



150 బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పిందన్నారు. వారు ఇప్పుడు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తూ రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు. వడ్ల సాగును ప్రోత్సహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీ కి రైతాంగం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## వరి ధాన్యపు కొనుగోలును వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్

**బిక్కనూర్, మే 23, సూర్యా మేజర్ న్యూస్:** వరి ధాన్యపు కొనుగోలను వేగవంతం చేయాలని, అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ఆదేశించారు. గురువారం మండలంలోని బస్వాపూర్, కంచర్ల గ్రామాలలో ఆయన పర్యటించి ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు 2,3 అన్ లోడింగ్ పాయింట్లను పెట్టుకొని ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని ఎట్టి పరిస్థితులలో 4-5 గంటలకు మించి లారీలు మిల్లులలో వెయిటింగ్ లో ఉండరాదని ఆదేశించారు. శనివారం నాటికి కొనుగోలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఇన్చార్జి జిల్లా మేనేజర్ సత్యానందం, సివిల్ సప్లై డిటి కిష్టయ్య, పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తాళం వేసిన ఇండ్లె టార్గెట్



### లింగంపేట్ లో భారీ దొంగతనం

### బంగారు నగలు, నగదు చోరి

**లింగంపేట్, మే 23, సూర్య మేజర్ న్యూస్ :** లింగంపేట్ లో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగలు దొంగతనానికి పాల్పడుతున్నారు. బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ నగర్ లో రాత్రి ఈసిపేట రజిని ఇంట్లో దొంగతనం జరిగి దొంగలు బంగారు నగలు, నగదు అపహరించుక పోయారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెహ్రూ నగర్ లోని ఈసిపేట రజిని అమ్మ గత 20 రోజుల క్రితం మృతి చెందింది. ఇరవై ఒక్క రోజుల పాటు ఇంట్లో ఉండకూడదని పండితులు తెలపడంతో ఇంటికి తాళం వేసి వారి పెద్దమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటుంది. బుధవారం రాత్రి ఈదురుగాలులో వర్షం రావడం తో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. అదే అనువుగ చూసుకున్న దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. గురువారం ఉదయం తాళం వేసిన ఇంటిని తాళం పగలగొట్టి ఉండడంతో కాలనీ వాసులకు అనుమానం వచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో రజిని వారి కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం, నగదు అపహరించి టీవీని ధ్వంసం చేశారని స్థానికులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. లింగంపేట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి క్లూస్ టీమ్ ను రంగంలోకి దింపి దొంగతనం జరిగిన తీరు పరిశీలించి కేసు దర్యాప్తు ప్రారంభించారని సమాచారం.



## కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు

# దరఖాస్తులు ఆహ్వానం..!

### స్పెషల్ ఆఫీసర్ సుశీల



ఎల్లారెడ్డి, 23 మే, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బా పాఠశాల కళాశాల ప్రత్యేక అధికారిని సుశీల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం లో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి 2024- 25 కొరకు ఆంగ్ల మాధ్యమంలో ఎంపీసీ గ్రూప్ లో(40) బైపిసి (40) సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రవేశాల కొరకు పదవ తరగతి పాస్ అయిన బాలికలు అర్హులని ఆమె తెలిపారు. ఉచిత భోజనంతో పాటు ఉచిత పుస్తకాలు. ఏకరూప దుస్తులు కూడా అందజేస్తామని ఈ అవకాశాన్ని ఆసక్తి కలిగిన బాలికలు, సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాల కొరకు కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలకు సంప్రదించాలని కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాల ప్రత్యేక అధికారిని సుశీల కోరారు.

## బాధిత కుటుంబానికి

# మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

బిక్కనూర్, మే 23, సూర్యా మేజర్ న్యూస్:

మండలంలోని గుర్జాకుంట గ్రామంలో గురువారం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ వడ్డే వెంకటి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు వివరించగా, వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే తక్షణ సహాయం కింద పదివేల రూపాయల నగదును పంపించారు. మాజీ ఎమ్మెల్యే పంపించిన డబ్బులను బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి గోపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ పుట్ట రమేష్, భూపాల్, గంగారెడ్డి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, బిక్షపతి, మల్లారెడ్డి,



బాల్ రెడ్డి, నర్సింలు,మహేందర్, రాజిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి రామేశ్వరాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా.....



బిక్కనూర్, మే 23, సూర్యా మేజర్ న్యూస్:

మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. గురువారం ఆలయంలో హైకోర్టు న్యాయవాది పెద్దబచ్చాగారి రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న వాస్తు హెూమ కార్యక్రమానికి ఆయన హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనుల వివరాలను తనకు అందజేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేసి ఆలయ పరిసర ప్రాంతాలలో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లోక కళ్యాణార్థం ఆలయ ఆవరణలో ఉడిపి నుండి వేద బ్రాహ్మణులను తీసుకువచ్చి పారాయణం నిర్వహిస్తున్న హైకోర్టు న్యాయవాది రాంరెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిష్టా గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, జనార్దన్ రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అందె మహేందర్ రెడ్డి, ప్రైవేటు ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకన్న గారి బాగారెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, గుడిసె రాములు, పార్టీ సీనియర్ నాయకులు నీల ఆంజనేయులు, లింబాద్రి, లింగారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పాము కాటుకు గురి అయిన ఉపాధి హామీ కూలికి మెరుగైన వైద్యం

### కొరకు కామారెడ్డికి తరలించిన కాంగ్రెస్ నాయకులు.




ఎల్లారెడ్డి, 23 మే, సూర్య మేజర్ న్యూస్ :

ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఉపాధి హామీ లో భాగంగా లక్ష్మాపూర్ చెరువులో గురువారం ఉపాధి పనిచేస్తున్న రఘు అనే వ్యక్తి పాము కాటుకు గురి కావడంతో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రి డాక్టర్లు పాము కాటుకు గురైన రఘుకు ప్రాథమిక చికిత్స చేశారు . ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా , నాగం గోపికృష్ణ , ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మెరుగైన వైద్యం కొరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,ట్రస్ట్ అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు వీరి వెంట కాంగ్రెస్ నాయకులు ఆశ మొల్ల సాయిబాబా వెంట వున్నారు.

## ఐలాపూర్ లో దుర్గామాత ఉత్సవాలు ప్రారంభం

లింగంపేట్, మే 23, సూర్య మేజర్ న్యూస్ :



లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో నేటి నుండి దుర్గ మాత ఉత్సవాలు ప్రారంభమ వుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు.అందులో భాగంగానే నేడు ఎడ్ల బండ్ల ప్రదర్శన 26 రోజున రాత్రి రథోత్సవం 27 న సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

## ఎల్లారెడ్డి లో ఘనంగా బుద్ధ పూర్ణిమ జయంతి

ఎల్లారెడ్డి, 23 మే, సూర్య మేజర్ న్యూస్ :

దేశం మొత్తం తథా గత్ గౌతమ బుద్ధుని మార్గంలో నడిచి ప్రపంచ శాంతిని కోరుకోవాలని కామారెడ్డి జిల్లా అంబెడ్కర్ సంఘం ఉపాధ్యక్షుడు ఆట్కురి బబ్లూ గురు వారం అన్నారు గురు పూర్ణిమా సందర్భంగా ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనీ నర్వ సాయిలు క్యాంపుటర్ ట్రెయినింగ్ సెంటర్ లో బౌద్ధ జయంతి నీ ఘనంగా నిర్వహించారు బుద్ధుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బబ్లూ, సాయిలు, మార్లు సాయిబాబు, చిరంజీవి, గౌతమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## చిన్నారులకు టీకాలు అందేలా చూడాలి

### జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి చంద్రశేఖర్



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 23:
వ్యాధి నిరోధక టీకాలు ప్రతి ఒక్క చిన్నారికి తప్పకుండా అందేలా చూడాలని కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ వైద్య అధికారి చంద్రశేఖర్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. వ్యాధి నిరోధిక టీకాల లబ్ధిదారుల జాబితాను ముందస్తుగా ఆరోగ్య కార్యకర్తలు తయారు చేసుకొని ప్రతి చిన్నారికి టీకాలు వేసే విధంగా చూడాలన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి కామారెడ్డి ఎమ్మెల్యే తరఫున పట్టు వస్త్రాలు అందజేత

మాచారెడ్డి, మే 23, సూర్య మేజర్ న్యూస్ :
మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు, మాచారెడ్డి మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాలిసెట్ పరీక్షలకు సర్వం సిద్ధం




కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, మే 23 :
ఈ రోజు జరగబోయే పాలీసెట్ పరీక్షలకు సర్వం సిద్ధమైనట్లు సాందీపని కళాశాల ప్రిన్సిపల్ చీఫ్ సూపరిడెంట్ సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జరగబోయే పాలీసెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ డాక్టర్ రామస్వామి, జాయింట్ సూపర్ ఇండెంట్ మనోజ్ కుమార్, ఎగ్జామినేషన్ ఇంచార్జ్ రాజేందర్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ కొరకు వ్యాపారులు సహకారం అందించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు.

ఎల్లారెడ్డి, 23 మే, సూర్య మేజర్ న్యూస్ :



ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే ప్రతి కిరాణా షాప్ లోను హోల్సేల్ షాప్ లోను ప్లాస్టిక్ ను నిషేధించారని అందుకు ప్రతి వ్యాపారి సహకరించి ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చడానికి అందరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ ను నిషేధించింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లను వదిలి వాటి స్థానంలో జూట్ బ్యాగులను వాడాలని ఆయన కోరారు ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి నియామకం

గాంధారి, సూర్య మేజర్ న్యూస్, మే 23 :
గాంధారి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని జువ్వాడి గ్రామానికి చెందిన వినయ్ కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ అందజేశారు. అనంతరం వినయ్ కుమార్ మాట్లాడుతూ.., తనను కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సంగనీ బాబా, రాజు, మోహన్, గోవర్ధన్, భాస్కర్, మధు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## 29 న అథ్లెటిక్స్ ఎంపికలు

కామారెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, మే 23:
కామారెడ్డి జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈనెల 29న ఉదయం 8 గంటలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జైపాల్ రెడ్డి, అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ పురుషులు, మహిళలతో పాటు అండర్- 8, 10, 12, 14, 16, 18, 20 విభాగాలలో బాలబాలికలకు 50, 80, 100, 400, 800 మీటర్ల పరుగు తదితర అంశాలలో పోటీలు ఉంటాయన్నారు.




## సేంద్రియ ఎరువుల వాడకం లాభదాయకం

బీబీపేట్, సూర్య మేజర్ న్యూస్, మే 23 :
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం లోని రైతు వేదిక వద్ద తోట పౌన్ డేష్ న్ అధ్వర్యం పకృతి సేంద్రియ ఎరువుల వాడకం వలన వచ్చే లాభాలు ఆరోగ్యం వంతమైన జీవనం ఏల్లా గడపవచ్చని తోట ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఆరోగ్యంమే మహ భాగ్యాంగా ఉండాలి అంటే తప్పనిసరి గా భావించి అందరూ రైతులు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం సాగుపై దృష్టి పెట్టాలని వారు సూచించారు. తోట ఫౌండేషన్ అధ్యక్షులు నరేంద్ర రేడ్డీ మాట్లాడుతూ ప్రకృతి సేంద్రియ ఎరువుల వాడకం వల్ల దిగుబడులు కొద్దిపాటి తగ్గినప్పటికీ ఆరోగ్యమైన పంటలు చేతికి వస్తాయని ఆయన వెల్లడించారు. ట్రస్ట్ కోఆర్డినేటర్ రాజేశ్వర్, సేంద్రియ కాంపోస్ట్ నిర్వాహకులు సిద్ధ రాములు, వ్యవసాయం శాఖ అధికారు లు సాగర్, రఘు రైతులు దేవరాజు నర్సింలు, నర్సిహా రేడ్డీ బాలమల్లు మదుసుదన్ రేడ్డి, శ్రీనివాస్ కిరణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బాల సంస్కార పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ

సదాశివనగర్, మే 23, సూర్య మేజర్ న్యూస్ :



సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ% శీ%లోని శ్రీకృష్ణ మందిరంలో 180 మంది బాల సంస్కార పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. మహాను భావు దీనబంధు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాల సంస్కార శిబిరాన్ని నిర్వహించారు. 8 రోజులుగా నిర్వహించిన ఈ శిబిరంలో భాగంగా చివరి రోజు పాద పూజ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.